సాక్షి

# సముద్రాల సంరక్షణ బాధ్యత అందరిది



సదస్సులో పాల్గొన్న ప్రతినిధులతో అతిథులు

ఏయూ క్యాంపస్: సముద్రాలు మానవ జీవితంలో భాగమని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ బే ఆఫ్ బెంగాల్ సెంటర్‌లో ది పార్టనర్‌షిప్ ఫర్ అబ్జర్వేషన్ ఆఫ్ ద గ్లోబల్ ఓషన్(పోగో)–ఐటీసీవో ఓషన్ ట్రెనింగ్ ప్రొగ్రాంలో భాగంగా ఓషన్ అబ్జర్వేషన్స్ టు సొసైటల్ అప్లికేషన్స్ శిక్షణ తరగతులలో ఆమె మాట్లాడారు. మానవ ప్రమేయం, చేష్టల కారణంగా జరుగుతున్న నష్టాన్ని వివరించారు. సముద్ర పరిరక్షణకు సాంకేతికతను మేళవించడం, ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేయడం ఎంతో అవసరమన్నారు. ఇన్‌కాయిస్, ఏయూ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇన్‌కాయిస్ సమన్వయకర్త ఉదయ్‌భాస్కర్ శిక్షణ విశిష్టతను తెలియజేశారు. ఇన్‌కాయిస్ శాస్త్రవేత్త అనీష్ లోట్లికర్, ఇండియన్ నేవీ కమోడోర్ శ్వేత ప్రశార్ పాల్గొన్నారు.

Date: 08/11/2022, Edition: Visakhapatnam(Visakhapatnam East), Page: 9
Source : https://epaper.sakshi.com/

# సముద్రాలూ జీవితంలో భాగమే

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : సముద్రాలు మానవ జీవితంలో భాగమనే విషయం గుర్తించి వీటిని సంరక్షించుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ బే ఆఫ్ బెంగాల్ సెంటర్‌లో 'ఓషన్ అబ్జర్వేషన్స్ టు సొసైటల్ అప్లికేషన్స్' శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం రెక్టార్ సమత మాట్లాడుతూ మానవ ప్రమేయం, చేష్టల కారణంగా జరుగుతున్న నష్టం వివరించారు. సముద్ర పరిరక్షణకు సాంకేతికతను మేళవించడం, ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేయడం ఎంతో అవసరమన్నారు. ఇన్‌కాయిస్ సమన్వయకర్త డాక్టర్ టి.వి.ఎస్. ఉదయ్‌భాస్కర్ శిక్షణ కార్యక్రమం విశిష్టతను వివరించారు. ఇన్‌కాయిస్ శాస్త్రవేత్త డాక్టర్ అనీష్ లోట్లికర్, ఇండియన్ నేవీ కమోడోర్ శ్వేత ప్రశార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. శిక్షణలో భాగంగా విద్యార్థులు సముద్రంలో పర్యటించారు.



సముద్రంలో పర్యటిస్తున్న విద్యార్థులు

epaper_eenadu